క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

వెంకటగిరి రూరల్: పట్టణంలోని ఐఐహెచ్‌టీ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ) కళాశాలలో డిప్లొమో కోర్సులకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఓఎస్‌డీ జీ.వెంకట్‌రామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లెటరల్ ఎంట్రీ, టీహెచ్‌టీటీ (హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ) రెండు, మూడేళ్ల డిప్లొమో కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు. ఆసక్తిగల వారు ఈనెల 21వ తేదీ లోపు తమ విద్యార్హత సర్టిఫికెట్లను నేరుగా కళాశాలలో గానీ, టీటీటీ.జీజీజ్జిబి జట.భ్లౌఘు , వెబ్‌సైట్, సంస్థ కార్యాలయం నం.08625 295003, 93999 36872, 98661 69908, 90102 43054లో గానీ సంప్రదించి పరిశీలించుకోవాలని ఆయన సూచించారు.

మద్యం తాగొద్దన్నందుకు పురుగుల మందు తాగి..

తడ: మద్యం తాగొద్దని భార్య పట్టుబట్టడంతో మనస్తాపానికి గురైన భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ జేపీ శ్రీనివాసరెడ్డి కథనం..తడ పంచాయతీ, సుజాతానగర్‌కి చెందిన అబ్బాయిరెడ్డి పశుపతి(72) మద్యానికి బానిసయ్యాడు. ఆరోగ్యం క్షీణించింది. ఎలాగైనా తన భర్తతో మద్యం మాన్పించాలని భార్య ఒత్తిడి పెంచింది. దీంతో మనస్తాపానికి గురైన పశుపతి గురువారం రాత్రి గ్రామం సమీపంలోని జాతీయ రహదారి పక్కన, వ్యాపార కూడలి వద్ద పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. అనంతరం చికిత్స నిమిత్తం చెన్నైకి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతిచెందాడు. కేసు దర్యాప్తులో ఉంది.

వచ్చే ఎన్నికల్లో చరిత్ర సృష్టిస్తాం


ఇగిరుపాడులో సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవయ్య తదితరులు

నాయుడుపేట: వైఎస్సార్ సీపీకి ప్రజల అండదండలు మెండుగా ఉన్నాయని, రాష్ట్రంలో 175 స్థానాల్లో విజయకేతనం ఎగురవేసి, చరిత్ర సృష్టిస్తామని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. మండలంలోని చిగురుపాడులో రూ.10 లక్షల జీజీఎంపీ నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్డును శుక్రవారం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నాయకులతో కలసి ప్రారంభించారు. ముందుగా గ్రామంలో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవనం, గ్రామంలో ఏర్పాటు చేసిన చేతి బోరును పరిశీలించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మమత, రవి దంపతులు ఎమ్మెల్యే, నాయకులకు శాలువలు కప్పి సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్ష నేతలు తమ సభల్లో రెచ్చగొట్టే ధోరణి అవలంబిస్తూ కుయుక్తులు పన్నుతున్నారని, ఇందుకు పుంగనూరు ఘటనే నిదర్శమన్నారు. టీడీపీ నాయకులు గుండాల వ్యవహరించి, శాంతి భద్రత లను కాపాడే పోలీసులపైనే విచక్షణారహితంగా దాడి చేశారని విమర్శించారు. చంద్రబాబు దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్, లోకేష్ చేస్తున్న అభూత కల్పన యాత్రలతో సీఎంపై చేస్తున్న అసత్య ఆరోపణలు, అపద్దాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ టీ సుబ్రహ్మణ్యంరెడ్డి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యాదర్శి కే వెంకటరమణారెడ్డి, సచివాలయల జేసీఎస్ కన్వీనర్ ఓ కిషోర్ యాదవ్, నాయకులు కే మాధవరెడ్డి, టీ బలరామిరెడ్డి పీ హరినాథ్‌రెడ్డి, ఈ రత్నశ్రీ , పీ రాహుల్, ఏ కుమార్, కృష్ణయ్య, టీ రమణయ్య, ఓ మురళి తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయాలకు అనువైన స్థలాలున్నాయి

నాయుడుపేటటౌన్: జిల్లా కార్యాలయాల సైతం ఏర్పాటు చేసుకునేందుకు నియోజవర్గంలోని నాయుడుపేట, సూళ్లూరుపేట ప్రాంతాల్లో అనువైన స్థలాలున్నాయని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేటలోని ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీస్ డివిజన్ కార్యాలయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరిశీలించారు. అన్ని హంగులతో ఏర్పాటు చేసిన పోలీస్ డివిజన్ కార్యాలయంలోని రికార్డుల గది, కార్యాలయ సిబ్బంది గది తదితర ప్రాంతాలను ఎమ్మెల్యే సందర్శించారు. నాయుడుపేటలో మరో రూరల్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు అనువైన స్థలం కోసం పరిశీలన చేస్తున్నట్లు డీఎస్పీ ఎమ్మెల్యేకు వివరించారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నేతలు ఉన్నారు.

ఎమ్మెల్యే సంజీవయ్య పరామర్శ

పెళ్లకూరు: ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య శుక్రవారం చిల్లకూరుకు చెందిన కే సీతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామానికి చెందిన మోతుబరి రైతు కాపులూరు శ్రీరాములురెడ్డి భార్య సీతమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఆరోగ్యం క్షీణించడంతో శుక్రవారం తెల్లవారు జామున ఆమె మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే సంజీవయ్య, ఎన్‌డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి ఆ గ్రామానికి చేరుకుని, సీతమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ శేఖర్‌రెడ్డి, సర్పంచ్ పీ హరిబాబురెడ్డి, నాయకులు పీ రాజగోపాల్‌రెడ్డి, డీ రాకేష్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, వినోద్ కుమార్‌రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, సుందరయ్య, మురళి, శ్రీనివాసులు ఉన్నారు.

పేదల అభ్యున్నతికి కృషి


యంత్రాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరురూరల్ : పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు తెలిపారు. గూడూరు మండలం విందూరులో అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణాన్ని 3 నెలల్లో పూర్తి చేయాలని కోరారు. సర్పంచ్ ఎం మస్తానయ్య, ఐసీడీఎస్ సీడీపీఓ మెహబూబీ, సూపర్‌వైజర్ హైమవతి, రూరల్ సీఐ దశరథరామారావు, ఎస్‌ఐ. బ్రహ్మనాయుడు, ఎంఈఓ కాంచన, వైఎస్సార్‌సీపీ నాయకులు అబ్దుల్లా పాల్గొన్నారు.

సిలికా టిప్పర్లతో అవస్థ పడుతున్నాం

చిల్లకూరు మండలంలోని సిలికా తరలించే టిప్పర్ల కారణంగా నిత్యం అవస్థలు పడుతున్నామని చింతవరం, పొన్నవోలు గ్రామాలకు చెందిన ప్రజలు, మహిళలు శుక్రవారం ఎమ్మెల్యే వరప్రసాద్‌రావుకు విన్నవించారు. గూడూరులో ఎమ్మెల్యేని కలసి తమ సమస్యను విన్నవించారు. అధిక లోడుతోపాటు మితిమీరిన వేగంతో గ్రామంలో టిప్పర్లు తిరుగుతుండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రాత్రి పూట టిప్పర్ల శబ్దాలకు నిద్రపోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు ప్రజల విజ్ఞప్తి మేరకు ఆర్డీఓ కిరణ్‌కుమార్, డీఎస్పీ సూర్యనారాయణరెడ్డితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు.

కల్వర్టు విస్తరణ పనులకు శంకుస్థాపన

గూడూరులోని ఐసీఎస్ రోడ్డులో నాయుడు కాలువపై కల్వర్టు విస్తరణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు శంకుస్థాపన చేశారు. ఫ్లైఓవర్ నిర్మాణ పనులకు సంబంధించి యంత్రాలకు అవసరమైన విద్యుత్ సరఫరాను అందించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బీ శ్రీనివాసులు, ఈ వెంకట్రామయ్య, పీ గోపాల్, సుమన్‌రెడ్డి పాల్గొన్నారు.

చెంగాళమ్మ పరమేశ్వరికి పుష్పాభిషేకం


అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

సూళ్లూరుపేట : పట్టణంలోని చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి పుష్పాభిషేకం నిర్వహించారు. ఆలయ ఆస్థానమండపంలో చెంగాళమ్మ ఉత్సవమూర్తిని కొలువుదీర్చి 108 రకాల విరులతో వేదపండితులు శాస్త్రోక్తంగా పుష్పయాగం జరిపించారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య హాజరై అమ్మవారిని సేవించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, ఈఓ ఆళ్ల శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. పుష్పయాగానికి చెన్నైకి చెందిన నంబూరు మోహన్‌రావు–సులోచనమ్మ, నంబూరు మనోజ్ సాయి–లత దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. వారిని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, వట్టూరు రాధాకిషోర్‌యాదవ్, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు


గాయపడిన నాగమణి

నాయుడుపేటటౌన్ : శ్రీకాళహస్తి బైపాస్ రోడ్డుపై శుక్రవారం జరిగిన ప్రమాదంలో ఓ మహిళ తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు.. పెళ్లకూరు మండలం శిరసనంబేడు చెందిన టి.నాగమణి అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నాయుడుపేటలోని బంధువుల ఇంటిలో ఓకార్యక్రమానికి హాజరైంది. సమీప బంధువైన ఉదయ్ కిరణ్‌తో స్కూటీలో తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా మరో బైక్ ఢీకొంది. దీంతో కింద పడిన నాగమణి చేతిపై వెనుక వస్తున్న ట్యాంకర్ ఎక్కేసింది. బాధితురాలి చేయి పూర్తిగా నుజ్జు నుజ్జుగా మారిపోయింది. స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో క్షతగాత్రురాలికి ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం చెన్నైకి తరలించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాణిజ్యశాఖాధికారుల పేరుతో బెదిరింపు

గూడూరురూరల్: వాణిజ్య పన్నుల శాఖాధికారుల మంటూ సాయినగర్‌లోని ఓ స్టీల్ ఏజెన్సీ యాజమానులు నాయుడుపేట నుంచి స్టీల్ తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్‌ను బెదిరించిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గూడూరులో ఓ భవన యజమాని నాయుడుపేటలో స్టీల్ కొనుగోలు చేశాడు. దాన్ని ట్రాక్టర్‌లో తరలిస్తుండగా అదే కంపెనీకి చెందిన గూడూరులోని ఓ డీలర్ ఆ ట్రాక్టర్‌ను అడ్డుకుని, డ్రైవర్‌ను బెదిరించారు. దీంతో డ్రైవర్ స్థానికుల ద్వారా మీడియాకు సమాచారం ఇవ్వడంతో గూడూరు రూరల్ పోలీసులు రంగ ప్రవేశం చేసి, ట్రాక్టర్‌ను పంపి వేశారు.

ఆదిలక్ష్మీదేవికి ఆస్థాన సేవ


ఆదిలక్ష్మీదేవికి పూజలు చేస్తున్న అర్చకులు

రాపూరు: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో స్వయంభువుగా వెలసిన ఆదిలక్ష్మీదేవికి శుక్రవారం ఆస్థానసేవ, ప్రాకారోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రావణ మాసంలో మొదటి శుక్రవారం కావడంతో ఆదిలక్ష్మీదేవి ఉత్సవ విగ్రహాన్ని తిరుచ్చిపై ఉంచి సహస్రనామార్చన, ఆస్థాన సేవ నిర్వహించారు. అనంతరం మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు, ప్రాకారోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించి పునీతులయ్యారు.

పరిహారం పెంచి ఇప్పించండి


నిర్వాసితులతో మాట్లాడుతున్న తహసీల్దార్

పెళ్లకూరు: సక్రమంగా సర్వే చేయకుండా, నష్టాలను పూర్తిస్థాయిలో అంచనా వేయకుండా రూ.15 లక్షలు నుంచి రూ.17 లక్షలు విలువ చేసే ఇళ్లకు కంటి తుడుపు పరిహారం ఇచ్చి ఇళ్లు తొలగించేస్తామంటే చావే శరణ్యమని పలువురు నిర్వాసితులు అధికారుల ఎదుట వాపోయారు. మండలంలో జరుగుతున్న 71వ నంబర్ జాతీయ రహదారి అభివృద్ధి పనుల్లో భాగంగా శుక్రవారం అక్కగారిపేట, టెంకాయతోపు, చిల్లకూరు, చావలి గ్రామాల్లో పోలీసుల బందోబస్తు మధ్య ఇళ్లు తొలగింపునకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో అక్కగారిపేట గ్రామంలో భూములు కోల్పోయిన వారిలో ఆరుగురికి పరిహారం అందకపోవడంతో సుమారు రెండు వారాలుగా రహదారిపై నిరసనలు చేస్తున్నారు. దీంతో తహసీల్దార్ అక్కడి చేరుకుని బాధితులతో మాట్లాడి త్వరలో పరిహారం చెల్లించేలా చర్యలు చేపడుతామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఈకార్యక్రమంలో నాయుడుపేట సీఐ సోమయ్య, ఇన్‌చార్జ్ ఎస్సై శ్రీకాంత్, దొరవారిసత్రం ఎస్సై తిరుమలరావు, ఆర్‌ఐ సంతోషిణి, వీఆర్వో వంశీ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పనులు

డక్కిలి: ఉపాధిహామీ పనులు పారదర్శకంగా ఉండాలని ఈసీ దామోదర్‌రాజు తెలిపారు. మండలంలోని దందవోలులో జరుగుతున్న ఉపాధి పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రోజూ రెండు పూటలు పనులు చేయాలన్నారు. కూలీలకు కనీస వేతనం రూ.260 తగ్గకుండా వచ్చేలా పనులు చేయాల్సి ఉందని తెలిపారు. సిబ్బంది గ్రామాల్లో అభివృద్ధి పనులను గురించాలన్నారు. ఎప్పటికప్పుడు మస్టర్లు అప్‌లోడ్ చేసి, సకాలంలో కూలి నగదు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

విశ్రాంతి గృహ నిర్మాణానికి భూమిపూజ


భూమి పూజలో టీటీడీ ఈఓ ధర్మారెడ్డి

తిరుమల : మొబైల్ తయారీ సంస్థ సెల్‌కాన్ ఆధ్వర్యంలో తిరుమలలో విశ్రాంతి గృహ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడిద్ద పాల్గొన్నారు. ఏడాది లోపు నిర్మాణం పూర్తి చేయనున్నట్లు సెల్‌కాన్ చైర్మన్ వై.గురు తెలిపారు.

ప్రాంగణ ఎంపికలో ఏడుగురికి ఉద్యోగాలు


ఎంపికైన విద్యార్థులతో ప్రభాకర్ రెడ్డి

తిరుపతి సిటీ : తిరుపతి శ్రీవేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో ఏడుగురు విద్యార్థులకు ఉద్యోగావకాశం వచ్చినట్లు అసోసియేట్ డీన్ డాక్టర్ జి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ వారం క్రితం గరుడ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చేపట్టిన ఇంటర్వ్యూలో శ్రీకాంత్, ప్రశాంత్, పవన్ కల్యాణ్, హరీష్, గాయత్రి, వెంకటరాజా, సతీష్ ఉద్యోగాలు సాధించినట్లు వెల్లడించారు. అనంతరం వారిని అభినందించారు. ప్లేస్‌మెంట్ ఇంచార్జి డాక్టర్ పీవీ సత్యగోపాల్ పాల్గొన్నారు.

భళారే విచిత్రం!

● నేడు ప్రపంచ ఫొటోగ్రాఫర్ల దినోత్సవం







ఒక ఫొటో.. కోటి ప్రశ్నలకు సమాధానమిస్తుంది.. చరిత్రను దశదిశలా చాటి చెబుతుంది.. ఆనంద క్షణాలకు గుర్తుగా నిలబడుతుంది.. విషాద ఘటనలను ప్రతిబింబిస్తుంది.. ప్రకృతి అందాలను రెట్టింపు చేస్తుంది.. ఫొటోగ్రాఫర్ సునిశిత పరిశీలనకు గీటురాయిగా నిలుస్తుంది.. ఈ క్రమంలోనే ఫొటోల చిత్రీకరణకు ఆధునిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. డిజిటల్ యుగంలో ప్రపంచంతో పోటీ పడేలా తమ ప్రతిభను ప్రదర్శిస్తున్న సాక్షి ఫొటోగ్రాఫర్లకు అభినందనలు తెలుపుతూ..

– కేతారి మోహన్‌కృష్ణ, సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

సాక్షి ఫొటోగ్రాఫర్‌కు జాతీయ అవార్డు


అవార్డుకు ఎంపికైన ఫొటో


కేతారి మోహన్ కృష్ణ

తిరుపతి కల్చరల్: జాతీయ స్థాయి అవార్డుకు సాక్షి తిరుపతి ఫొటోగ్రాఫర్ కేతారి మోహన్ కృష్ణ ఎంపికైనట్లు ఏపీ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్‌వీఎస్ విజయభాస్కరరావు, వి.రూబెన్ బెసాలియల్ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 10వ తేదీన జాతీయస్థాయి పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖ పత్రికల ఫొటోగ్రాఫర్ల నుంచి సుమారు 700 ఎంట్రీలు వచ్చాయన్నారు. అందులో మొత్తం 46 ఎంట్రీలు అవార్డులు ఎంపికైనట్లు వెల్లడించారు. ఫొటో జర్నలిజం విభాగంలో నిద్రకు చోటు ఎరుగదు అనే సత్యాన్ని ఆవిష్కరిస్తూ మోహనకృష్ణ తీసిన ఫొటోకు అవార్డు వచ్చిందని వివరించారు. ఈనెల 19వ తేదీన విజయవాడ ప్రెస్ క్లబ్‌లో అవార్డు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

క్లుప్తంగా

సద్వినియోగం చేసుకోండి


విత్తన బ్యాగులను అందజేస్తున్న ఏడీఏ గోపీనాయక్

చిల్లకూరు: ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే క్రమంలో ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ రైతులకు విత్తనాలను ఉచితంగా అందిస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ గోపీనాయక్ అన్నారు. మండలంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద శుక్రవారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, రైతులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 11 రకాల విత్తనాలను ఉచితంగా అందజేశారు. చిల్లకూరు ఏఓ గూడూరు భవానీ పాల్గొన్నారు.

పశువుల మేతకు వదలాలి

దొరవారిసత్రం: కల్లూరులోని సర్వే నంబర్లు 1ఏ, 8ఏ, 10ఏలో ఉన్న సుమారు 50 ఎకరాల అటవీ పొరంబోకు భూమిని పశువుల మేతకు వదిలిపెట్టాలని కోరుతూ కల్లూరు ఎస్సీ, ఎస్టీ కాలనీవాసులు తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కల్లూరు ప్రాంతంలోని అటవీ భూములను బయట గ్రామాలకు చెందిన ఎస్టీలకు ఇచ్చేందుకు గిరిజన సంఘాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు.

సస్యరక్షణతో అధిక దిగుబడి

ఓజిలి: నిమ్మసాగులో రైతులు సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఉద్యానవనశాఖ అధికారి శారద అన్నారు. మండలంలోని ఆర్మేనిపాడు ఆర్బీకేలో శుక్రవారం నిమ్మ రైతులకు యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని నిమ్మ మొక్కలను పరిశీలించారు. వీహెచ్ఏ వంశీ పాల్గొన్నారు.

వాహనాల సీజ్


సీజ్ చేసిన వాహనాలు

సైదాపురం: మండలంలోని అనంతమడుగు, లింగసముద్రం సమీపంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా మైనింగ్ తవ్వకాలు, తరలింపునకు వినియోగిస్తున్న పలు వాహనాలను శుక్రవారం సీజ్ చేసినట్లు ఎస్ఐ వాసు తెలిపారు. ఎస్ఐ తన సిబ్బందితో కలసి అక్రమ మైనింగ్‌పై దాడులు చేశారు. ఈ సందర్భంగా 3 జేసీబీలు, 2 టిప్పర్లు, లారీని సీజ్ చేసిన్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

జామాయిల్ తోట దగ్ధం

కోట: మండలంలోని కొండుగుంట వద్ద ఉన్న జామాయిల్ తోట శుక్రవారం దగ్ధమైంది. బాధితుడి కథనం మేరకు.. కొండుగుంటకు చెందిన సన్నిబోయిన కృష్ణయ్యకు చెందిన జామాయిల్ తోటలో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించాయి. ఫైర్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే తోట చాలాభాగం కాలిపోయింది. ఈ ప్రమాదంలో రూ.లక్ష వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు.

విరివిగా రుణాలివ్వాలి

నాయుడుపేటటౌన్: బ్యాంకర్లు రైతులకు విరివిగా రుణలు మంజూరు చేయాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సుభాష్ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఎల్‌డీఎం మాట్లాడుతూ బ్యాంక్‌ల్లో కేంద్ర ప్రభుత్వం అందించే బీమా పథకాలకు సంబంధించి అర్హత కలిగిన వారికి ఎన్‌రోల్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ డీపీఎం సుబ్బారెడ్డి, ఏపీఎంలు ప్రసన్నకుమారి, నిర్మల, మునిరామయ్య, ఉమాదేవి పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే సీఎం ధ్యేయం


సంక్రాంతిపల్లెలో నేదురుమల్లికి పూలు చల్లుతూ స్వాగతం పలుకుతున్న నాయకులు, మహిళలు

వెంకటగిరిరూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్నారని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 20వ వార్డు నెహ్రూనగర్‌లో శుక్రవారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. నెహ్రూనగర్ కాలనీలో నేదురుమల్లి ఇంటింటికీ వెళ్లి పథకాలు పొందిన లబ్ధిదారులకు బుక్‌లెట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు తమ సమమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా పేదలకు ఇంటి ముంగింటకే అన్ని సేవలు అందించి, గ్రామ స్వరాజ్యం తెచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదే నన్నారు.

పోలేరమ్మ జాతరను ప్రజల పండుగగా నిర్వహిస్తాం

రాష్ట్ర పండుగ వెంకటగిరి పోలేరమ్మ జాతరను వెంకటగిరి రాజాల సహకారంతో ప్రజల పండుగగా నిర్వహించనున్నట్లు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 20 వార్డులోని నెహ్రూనగర్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దశాబ్దాల చరిత్ర కలిగిన పోలేరమ్మ జాతరను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ జీఓ విడుదల చేసిన విషయం తెలిసిందేనని, ఈ మేరకు మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో సంబరాలు జరుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి సీ హరికృష్ణ, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, కౌన్సిలర్లు కే మల్లీశ్వరి, వహిద, శంకరయ్య, శ్రీనివాసులు, కే సతీష్, యస్థానీబాషా, నాయకులు గణేష్‌రెడ్డి, సీహెచ్ మురళి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.


వెంకటగిరి రూరల్: లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

గడప గడపకు సంక్షేమ పథకాలు

రాపూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలను గడప గడపకు చేరవేస్తున్నారని వైఎస్సార్ సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాపూరు మండలం సంక్రాంతిపల్లె సచివాలయ పరిధిలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన నేదురుమల్లికి స్థానికులు పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని ఆధికారులను ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రంలోని పేదల ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుందన్నారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ఏర్పాటుతో గ్రామీణ ప్రజలకు పలు ప్రయోజనాలు చేకూరాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఉపాధ్యక్షురాలు ప్రసన్న, ఎంపీపీ ప్రసన్న, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, నాయకులు బీ పట్టాభిరామిరెడ్డి, పీ దయాకర్‌రెడ్డి, డీ నారాయణరెడ్డి, సీ తిరుపాల్‌రెడ్డి, సీ భాస్కర్‌రెడ్డి, జీ వెంకటేశ్వర్లు, ఎన్ రవీంద్రారెడ్డి, ఈ బాలకృష్ణారెడ్డి, కోటేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి, అధ్యాపకులు

నాయుడుపేట: రాష్ట్రంలో కాంట్రాక్ట్ అధ్యాపక పోస్టులను రెగ్యులరైజేషన్ చేసిన నేపథ్యంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి కాంట్రాక్ట్ అధ్యాపకులు, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యతో కలసి పాలాభిషేకం చేశారు. నాయుడుపేట శ్రీపెసల గుర్రప్పశెట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రంలో 10,117 మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసులను రెగ్యులరైజేషన్ చేయడంపై హర్షం వ్యక్తం అవుతుందన్నారు. పలుశాఖల్లో ఉద్యోగుల జీవన ప్రమాణాల మెరుగుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా సీఎం పనిచేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గురవయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ టీ సుబ్రమణ్యంరెడ్డి, వైస్ చైర్మన్ జే వెంకటకృష్ణారెడ్డి, కే మాధవరెడ్డి, పీ దశరథరామిరెడ్డి, ఓ కిషోర్‌యాదవ్, సీ కుమార్, జయరామయ్య, ఏ లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఉత్సాహంగా సంబరాలు


సారె ఊరేగింపులో మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, విప్ లక్ష్మి, కౌన్సిలర్లు

వెంకటగిరిరూరల్: పట్టణంలోని పోలేరమ్మ జాతర సంబరాలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం 17వ వార్డులోని కలివేలమ్మ ఆలయం, పోలేరమ్మ ఆలయాల వద్ద మున్సిపల్ విప్ పీ లక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, కౌన్సిలర్లు, వార్డు ప్రజలు పూజారి లక్ష్మి నివాసం వద్ద నుంచి వేయికళ్ల దుత్తలు, అమ్మవారి సారెను ఊరేగింపుగా పోలేరమ్మ ఆలయానికి తీసుకెళ్లారు. అక్కడ పోలేరమ్మకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పోలేరమ్మ జాతరను రాష్ట్రపండుగగా ప్రకటిస్తూ జీఓ విడుదల చేసిన నేపథ్యంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వైస్‌చైర్మన్ సీ ఉమామహేశ్వరి, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్కా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు డీ రాధ, కే కళ్యాణి, ఏ శ్రీనివాసులు, నాయకులు పీ శ్రీను, ఆర్ చిన్నా, సీహెచ్ మురళి తదితరులు పాల్గొన్నారు.


సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కౌన్సిలర్లు

పకడ్బందీగా ఎన్నికలు


పోలింగ్ మెటీరియల్‌ను పరిశీలిస్తున్న గూడూరు డీఎల్‌పీఓ


రాపూరు: పోలింగ్ కేంద్రాలకు బయలుదేరుతున్న ఎన్నికల అధికారులు

వాకాడు: మండలంలోని కొండాపురం పంచాయతీ 7వ వార్డుకు ఈ నెల 19వ తేదీన జరగనున్న ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని గూడూరు డీఎల్‌పీఓ వెంకటరమణ పేర్కొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో పోలింగ్ సామగ్రిని శుక్రవారం ఆయన పరిశీలించారు. డీఎల్‌పీఓ మాట్లాడుతూ వార్డు ఎన్నికల ప్రక్రియను ఎలాంటి వివాదాలకు తావులేకుండా శాంతియుతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీఓ గోపీనాథ్, ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ ఉమామహేశ్వర రావు ఉన్నారు.

వార్డు ఎన్నికలకు సర్వం సిద్ధం

రాపూరు: మండలంలోని వార్డు ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు ఎంపీడీఓ అప్పాజీ తెలిపారు. బొజ్జనపల్లె పంచాయతీలో 8 వార్డుకు, గిలకపాడులో మూడో వార్డుకు ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. పులిగిలపాడు 8వ వార్డులో నెమళ్ల రమణమ్మ, పొట్లూరు బుజ్జమ్మ, మొలకల నాగమణి పోటీలో ఉన్నట్లు చెప్పారు. అలాగే గిలకపాడులో 3వ వార్డుకు చల్లా రాజగోపాల్, తిరుమల కొండ అంకయ్య, పచ్చా నరేష్ పోటీలో ఉన్నట్లు తెలిపారు.

కేసవరంలో..

కోట: కేసవరం పంచాయతీ 5వ వార్డుకు శనివారం ఎన్నిక నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈ మేరకు డీఎల్‌పీఓ వెంకటరమణ శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. కేసవరం పంచాయతీలో 5వ వార్డుకు ఉల్లిపాయల పుల్లమ్మ, కొలకలూరు రేవతి పోటీలో ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ భవానీ, ఆర్ఓ మస్తానయ్య, పీఓ మధుసూదన్ పాల్గొన్నారు.

పక్కా ఇళ్లు త్వరగా పూర్తి చేయించండి


హౌసింగ్ అధికారులతో సమీక్షిస్తున్న ఎంపీడీఓ నిర్మలాదేవి

చిల్లకూరు: జగనన్న పక్కా గృహాలను త్వరగా పూర్తి చేయించేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ నిర్మలాదేవి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆమె హౌసింగ్ అధికారులు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మండలంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీల్లో లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు చేపట్టేలా చూడాలన్నారు. లబ్ధిదారులు ముందుకు రానిచోట ఎవరైనా కాంట్రాక్టర్లను ఒప్పించి, వారి ద్వారా నిర్మాణాలు పూర్తి చేయించాలని సూచించారు. అలాగే కొన్ని గ్రామాల్లో పూర్తి అయిన పక్కా గృహాల లబ్ధిదారులకు సోప్ పిట్‌లు కూడా నిర్మించాల్సి ఉందని, ఇందుకుగాను పారిచెర్లవారిపాళెం, తిమ్మనగారిపాళెం, నెలబల్లిరెట్టపల్లెలో వాటిని త్వరగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో హౌసింగ్ ఏఈ అహ్మద్‌బాషా, వర్క్ ఇన్‌స్పెక్టర్ మదురిమ తదితరులు పాల్గొన్నారు.

రుణ లక్ష్యాలు సాధించాలి

సూళ్లూరుపేట రూరల్: బ్యాంకర్లు రుణ లక్ష్యాలను సాధించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ సుభాష్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, బ్యాంకర్లు, పొదుపు సంఘాల ఏపీఎంలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రుణాలను త్వరితిగతిన చెల్లించి, నూతన రుణాలు మంజూరుకు తోడ్పడాలని సూచించారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయం


మాట్లాడుతున్న డాక్టర్ రమేష్‌బాబు

చిల్లకూరు: గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా అదానీ కృష్ణపట్నం పోర్టు ఫౌండేషన్ కృషి చేస్తుందని సీనియర్ పీఓ డాక్టర్ సీహెచ్ రమేష్‌బాబు తెలిపారు. మండలంలోని గుమ్మళ్లదిబ్బలో శుక్రవారం మహిళల జీవనోపాదులు పెంపొందించేలా స్వయం సహాయక సంఘాల సభ్యులకు హ్యాండ్‌వాష్ ఎలా తయారు చేయాలి, ఎలా మార్కెటింగ్ చేసుకుని ఆదాయం పొందవచ్చనే విషయాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు స్థిరమైన జీవనోపాధి పొందడానికి హ్యాండ్‌వాష్ తయారీ దోహదపడుతుందన్నారు.

అభివృద్ధిపై దృష్టి సారించాలి

ఓజిలి: మండలంలో వివిధ శాఖల అధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని ఎంపీడీఓ రజనీకాంత్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వివిధ శాఖల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సుడా, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాల ద్వారా మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. లబ్ధిదారులు ఇళ్లను త్వరగా నిర్మించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుమన్‌రెడ్డి, ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ సిరాజ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో శ్రావణ మాస పూజలు


నాయుడుపేట టౌన్: పోలేరమ్మకు చీరలతో అలంకరణ

నాయుడుపేటటౌన్: శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. గ్రామదేవత పోలేరమ్మ ఆలయంలో అమ్మవారికి చీరలతో అలంకరించారు. దుర్గామల్లేశ్వరిదేవి, వాసవీ కన్యాక పరమేశ్వరి, షణ్ముగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తదితర ఆలయాల్లో పూజలు చేశారు.

నాగార్పమ్మ ఆలయంలో..

ఓజిలి: గ్రామదేవత శ్రీనాగార్పమ్మకు భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం అమ్మవారికి అభిషేకాలుతో ప్రారంభించి హారతులు ఇచ్చారు.

బాలత్రిపుర సుందరీదేవికి..


సైదాపురం: పూజలు చేస్తున్న భక్తులు

సైదాపురం: మండల కేంద్రంలోని బాలాత్రిపురసుందరీదేవి అమ్మవారికి శ్రావణ శుక్రవారం సందర్భంగా పూజలు చేశారు. అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు జరిపారు. భజనలు చేశారు.

శాకాంబరి అలంకారంలో గంగమ్మ

గూడూరురూరల్: పట్టణంలోని రాజావీధిలో ఉన్న గంగమ్మ పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు శాకాంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సొసైటీ కాలనిలోని నారాయణమ్మ పేరంటాలు దేవస్థానంలో అమ్మవారికి పూజలు చేశారు.

ముత్యాలమ్మకు పూజలు

చిల్లకూరు: మండలంలోని కనుపూరులో ఉన్న ము త్యాలమ్మ ఆలయంలో తొలి శ్రావణ శుక్రవారం పూజలు వైభవంగా నిర్వహించారు. పంచ హారతులు, పల్లకీసేవ, ఊంజలసేవ జరిపారు. ఆల య ట్రస్టు బోర్డు చైర్‌పర్సన్ సీ ఇంద్రసేనమ్మ, ఆలయ ఈఓ నవీన్‌కుమార్ భక్తుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాలకు వాకాడు మండలం బాలిరెడ్డిపాళెనికి చెందిన బుర్లా మహేష్‌రెడ్డి, భానుప్రియ ఉభయకర్తలుగా వ్యవహరించారు.

మాతాపరమేశ్వరికి ప్రత్యేక పూజలు


దొరవారిసత్రం: హోమం చేస్తున్న అర్చకులు

దొరవారిసత్రం: మండలంలోని పాళెంపాడులో నూతనంగా నిర్మించిన మాతాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు ని ర్వహించారు. విగ్రహప్రతిష్ఠ, కుంభాభిషేకంలో భాగంగా తొలిరోజు విఘ్నేశ్వరపూజ, మహాపుణ్యాహవచనం, పంచగవ్యప్రాసనం, భూశుద్ధి, అంకురార్పణ తదితర క్రతువులు నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు.